## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### మెడనొప్పి వేధిస్తుందా..



★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-315042

### WANTED

★HP ఆద్యా పెట్రోల్ పంపులో (కరీమాబాద్ మేన్ రోడ్) నందు వర్కర్స్ (Male) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. (24 Hours) సెల్: 9676452999. NTW-315345

★Jobs for Females Exp/ No.Exp. with Fluency in English, Hindi, Telugu, Proven Computer Skills. Executive Assistant/ Web Designer/ Digital Marketer/ Telecallers. Call RK. 6300071947. NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122. NT-314452

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999. NT-320244

### సేల్స్ రిప్రజెంటివ్స్ కావలెను

★శ్రీ కృష్ణ చపాతి మేకింగ్ సర్వీస్ నందు పని చేయుటకై కావలెను. నెలకి జీతం: 4000/- అదనంగా ఒక చపాతి ఆర్డర్‌పై కమీషన్ ఇవ్వడం జరుగుతుంది. సెల్: 9000967965. NTW-322855

### DISTRIBUTORS WANTED

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844. NT-320905

### REAL ESTATE

### KUDA PLOTS



★KUDA, GWMC అప్రూవ్‌డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్ చింతగట్టు క్యాంప్ దగ్గర తక్కువ ధరలలో అమ్మబడును. వివరములకు సంగీత. సెల్: 9866943026. NTW-899

### HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

### PLOT FOR SALE

★దీపావళి ఆఫర్: DTCP లేఅవుట్ ఆలేరు. 9 లక్షల విలువ గల ప్లాట్ 6లక్షలకే అంతే కాకుండా మీ 6లక్షలు తిరిగి పొందే అవకాశం. సంప్ర|| సెల్: 7382143246/8309782092 NTK-316678

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

### సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315036

### BUSINESS OFFER

★మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703. NT-320361

### CHANGE OF NAME

★I, SYEDA HAAFIZA, W/O. KHAJA NIZAMUDDIN HUSSAINI, R/o. H.No. 13-7-54, Moula Ali, Warangal, T.S.-506002, India have Changed my name to SAYEDA HAFIZA JAMAL and solemnly declare. NTW-00

### CHANGE OF NAME

★I, Mohammed Ammar Hussain (Old Name) S/o Mohammed Shabbeer Hussain (Father name) Sayyeda Mehraj Fathima (Mother name) (old name), R/o. H.No.11-29-21, Deshaipet Road, Near Filter bed, Warangal Here by declare that I have changed Name to Mohammed Ammaar Hussain S/o. Mohammed Shabbeer Hussain (father name) Sayyeda Meraj Fathima (Mother name) (New Name). NTW-0314

### CHANGE OF NAME

★I, P. BHAGYAMMA (Old Name), R/o 1-1-123/14 /1A, Prashanth Nagar, Near NIT, Hanumakonda District. Here by I declare that, I have Changed Name to BORRA KALYANI (New Name). NTW-0315

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


# గడపగడపకూ బీఆర్ఎస్

- అభివృద్ధిని వివరిస్తూ.., మ్యానిఫెస్టోను చూపిస్తూ..
- ఊరూరా, వాడవాడలా హోరెత్తుతున్న బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నేతలు
- పాలకుర్తిలో ఎదురులేని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- మహబూబాబాద్‌లో ప్రతి గడపనూ తడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- డోర్నకల్‌లో చివరిసారి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రచారం

మహబూబాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) : ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఊరూరా, వాడవాడలా ప్రచారం హోరెత్తుతున్నది. పాలకుర్తి, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. గ్రామాలు, తండాల్లో ప్రతి గడపనూ తడుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు గత రెండు నెలల నుంచే ప్రచారాన్ని స్పీడప్ చేయగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు. శనివారం బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరు మండలంలోని కంఠాయపాలెం, గుర్తూరు, అమ్మాపురం, జీకే తండా, చింతలపల్లి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ అభ్యర్థి శంకర్‌నాయక్ మహబూబాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మహబూబాబాద్ మండలంలోని వేంనూరు, దర్గాతండా, తదితర గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ నర్సింహులపేట మండలం పడమటిగూడెం, కొమ్ములవంచ, రూప్లాతండా, బాసుతండా తదితర గ్రామ పంచాయతీ పరిధిలోని తండాల్లో ప్రచారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అధికారంలో రాగానే చేపట్టబోయే పనులను తెలియజేస్తూ ముందుకు సాగుతున్నారు. కాగా, జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 41 మంది నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి 22మంది అభ్యర్థులు మొత్తం 40 సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా, డోర్నకల్ నియోజకవర్గంలో 19మంది 31 సెట్ల నామినేషన్లు వేశారు. ఈ నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీతో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. 15న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలతో పాటు గుర్తులను కూడా రిటర్నింగ్ అధికారులు కేటాయించనున్నారు. ఒకవైపు నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో అందరి కంటే ముందున్నారు. ఊరూ వాడా కలియ తిరుగుతూ ప్రతి ఇంటిలో అవ్వను, తాతను, అక్కను, చెల్లెను ఆప్యాయంగా పలకరిస్తూ, ఓటు అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇదిలాఉంటే బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రతి గ్రామంలో సర్పంచ్, గ్రామ కమిటీ, వార్డు సభ్యులు ప్రతి ఇల్లూ కలియతిరుగుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి కేసీఆర్ సీఎం చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చూసి ఓటు వేయాలని వేడుకుంటున్నారు. ఒకవైపు అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుండగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు వెనుకబడ్డారు. ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు.



పడమటిగూడెంలో ఎమ్మెల్యేకు తిలకం దిద్దుతున్న మహిళ



వీరాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే..

- పేదలకు మేలు చేసేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే 24 గంటల కరెంట్ ఖతమవుతుందని, కర్ణాటక రాష్ట్రంలా మన రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయని బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఆయన నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం, గ్యామతండా, నర్సింహులపేట, కొమ్ములవంచ, రూప్లాతండా, బాసుతండా, బంకతండా, జజపురం, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట, రామన్నగూడెం, ముంగిమడుగు, ఫకీరతండా గ్రామ పంచాయతీతోపాటు పలు తండాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు పెద్ద ఎత్తున పాల్గొని రెడ్యానాయక్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరో 20 రోజులు కష్టపడి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే, ఐదేళ్ల పాటు మీకు సేవ చేస్తానన్నారు. కేసీఆర్ అంటే నమ్మకమని, కాంగ్రెస్ అంటే నాటకం.., నయవంచన అని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్ గొప్ప మ్యానిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు. రానే రాదన్న కరెంట్‌ను తెచ్చి చూపించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్ రూ.5016కు పెంచుతామన్నారు. జనవరి నుంచి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కితుందన్నారు. నాటి కాంగ్రెస్ పాలనలో ఐదు గంటల కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వక రైతులు అరిగోస పడినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నామని, ఇంటింటికి తాగునీరు, సాగునీరు, రైతుబంధు, రైతుబీమా అందిస్తామన్నారు. కాంగ్రెస్ 11సార్లు అధికారంలో ఉంటే సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో రైతులకు 11 సార్లు రైతబంధు అందించారని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఒకప్పుడు నీళ్లులేక పంటలు ఎండిపోయేవని, నేడు ఎక్కడ చూసినా పుష్కలంగా సాగు నీళ్లు ప్రవహిస్తున్నాయని తెలిపారు. ఆకేరు, పాలేరు, మున్నేరు వాగులపై నిర్మించిన చెక్‌డ్యాంల్లో పుష్కలంగా నీరు నిల్వ ఉండడంతో ఇరువైపులా భూగర్భ జలాలు పెరిగి ఏటా రెండు పంటలు పండుతున్నాయన్నారు. డోర్నకల్ గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా అని, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు వలస వాదులకు, స్థానికులకు మధ్య జరుగుతున్నాయన్నారు. కొమ్ములవంచ గ్రామంలో అయిలి వీరన్నతోపాటు పలువులు బీఆర్ఎస్‌లో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు టేకుల యాదగిరెడ్డి, మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ దేవేందర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు శంకర్‌గౌడ్, రవి, మధురెడ్డి, యాదలక్ష్మి, రజితారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరన్న, రామన్న, లక్ష్మి, లక్ష్మణ్, రాంరెడ్డి, జగదీశ్వర్, చంద్రశేఖర్, హచ్చు, సురేశ్, సత్తిరెడ్డి, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సయ్య, అనిల్, వెంకన్న, శంకర్‌నాయక్, ఉదయ్ పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం.. నా ఆస్తి

- ధన బలం జన బలానికి మధ్య పోటీ
- ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సే..
- పదేళ్లలో తెలంగాణ రూపురేఖలు మారాయి
- బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

తాడ్వాయి, నవంబర్ 11 : ప్రజలకు సేవచేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, వారే నా బలం.. నా ఆస్తి, నా ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఆమె మండలంలోని రంగాపురం, బీరెల్లి, అంకంపల్లి, నర్సాపురం, దామరవాయి, పంబాపురం, కాటాపురం, గంగారం, తాడ్వాయి, కొండపర్తి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో పాటు మళ్లీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కాంగ్రెస్ మాటలు నమ్మొద్దన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ స్థాయి నుంచి ప్రారంభమైందని, కేసీఆర్ దయ వల్ల అవకాశాలు పొందడంతో పాటు మండల ప్రజల ఆశీర్వాదంతో జడ్పీటీసీగా, జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎదిగానన్నారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చిందని ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వేడుకున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తున్నదని, పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ములుగు నియోజకవర్గ రూపురేఖలు మారుతాయని తెలిపారు. దశాబ్దాల కాలంగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణను వందేళ్ల వెనక్కి తీసుకుపోయిందన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు అర్రులుచాచి ఉన్నారని, ఈ క్రమంలోమోసపూరిత హామీలు, పథకాలను ప్రకటిస్తున్నారని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో అధికారంలో ఉన్నా ఈ పథకాలను అక్కడ ఎందుకు అమలు చేయడంలేదు? ఇక్కడ ఎలా అమలు చేస్తారని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు బాస్‌లు లేరని, ప్రజలే బాస్‌లు అని ప్రజలకు అవసరమైన పథకాలను కేసీఆర్ ఎవరి అనుమతి లేకుండానే అమలు చేస్తారని అన్నారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య, సర్పంచులు గౌరమ్మ, చంద్రం, సరిత, నాయకులు మోహన్‌రావు, సలెందర్, సాంబయ్య, నారాయణ, రాజశ్రీ, రవి, నర్సయ్య, నర్సింగరావు, బంగారు సాంబయ్య, మనోజ్‌రెడ్డి, వంశీ, నిఖిల్, తిరుపతి పాల్గొన్నారు.